జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 13 | మే | 2026 ◆ పేజీలు : 4



# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



**కల్లూరు, మే 12 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి

మిగతా 2 లో...

# మత్తుకు యువత చిత్తు

## గంజాయికి బానిసగా యువత

2 లో..



● బోనకల్, ప్రజాజ్యోతి

గంజాయి మత్తు తో యువత జీవితంలో చీకటిని నింపుతున్నది. అంతేకాకుండా మత్తులో లైంగిక దాడులకు, చెడు అలవాట్లకు పాల్పడే స్థితికి చేరుకుంటున్నారు. సైతం గంజాయి మత్తు చేరి ఎందరో కుటుంబాల్లో చిచ్చు పెడుతున్నది. గంజాయికి బానిసై యువత మత్తుతో చిత్తవుతున్నారు.

- బాధితుల్లో విద్యార్థులే అధికం
- బోనకల్ మండలంలో ఆలస్యంగా వెలుకలోకి వచ్చిన సంఘటన
- మండలంలో గంజాయి డాన్ అంటూ మారు మోగుతున్న ఓ యువకుడి పేరు.?
- ఎక్సైజ్ ,పోలీసు శాఖ అధికారులు స్పందించాలి
- ముక్తకంఠంతో కోరుతున్న మండల వాసులు



# ఖరీఫ్ సీజన్ కు ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- నకిలీ విత్తనాలు, ఎరువుల నియంత్రణకు శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ
- ఏఈవోలు క్షేత్ర స్థాయిలో వంద శాతం క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి
- ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు వ్యవసాయ,ఉద్యానవన శాఖలు కలిసి పనిచేయాలి
- వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖరీఫ్ సాగు సీజన్ కు ముందే రైతు రిజిస్ట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ,రవాణా శాఖ, సీడ్ కార్పొరేషన్,పోలీసు శాఖలు

మిగతా 2 లో...

# సోలార్ విలేజ్ గా రఘునాథపాలెంను అభివృద్ధి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

- గ్రామంలో సోలార్ మోడల్ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** జిల్లాలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా రఘునాథపాలెం గ్రామాన్ని సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థ కలిగిన పైలట్ గ్రామంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. ర ఘునాథ పాలెం గ్రామంలో అమలవుతున్న సోలార్ మోడల్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ రూఫ్ టాప్ ల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 1081 మంది

మిగతా 2 లో...

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆరోగ్యశాఖ అధికారి

- డాక్టర్ రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,డా. రామారావు మామిళ్లగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ,పలు విభాగాలను పరిశీలించి, ఓపి రిజిస్టర్, ల్యాబ్ రిజిస్టర్,ఔషధ నిల్వల నమోదు పుస్తకాలు, రిఫరల్ జాబితాలు,దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ కార్యక్రమం, సికిల్ సెల్ రక్తహీనత పరీక్షల స్థితి, క్షయ వ్యాధి నిర్ధారణ, తెమడ పరీక్షల నిర్వహణ, తదితర అంశాలను సమగ్రంగా రికార్డులను పరిశీలించడం జరిగింది.అలాగే గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకా (హెచ్.పి.వి. టీకా) కార్యక్రమం అమలు స్థితిని సమీక్షించారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం 49 శాతం పూర్తి కాగా రాష్ట్ర స్థాయిలో

మిగతా 2 లో...

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆరోగ్యశాఖ అధికారి



(మొదటి పేజీ తరువాయి...)

మొదటి స్థానంలో నిలిచినందుకు సిబ్బందిని అభినందించారు. అయినప్పటికీ వంద శాతం లక్ష్య సాధన కోసం మరింత కృషి చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిసుభ్రంగా ఉంచాలని,ప్రస్తుతం తీవ్ర ఎండల పరిస్థితులు నెలకొన్నందున క్షేత్ర స్థాయి సిబ్బంది అందరూ తమ వద్ద తగినంత ఓఆర్ ఎస్ పాకెట్లను,కలిగి ఉండాలని,అవసరమైన ప్రజలకు వెంటనే అందించాలని ఆదేశించారు. అలాగే ఓఆర్ ఎస్ కార్నర్ లను ల ను,ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. పాలిసెట్, ఇంటర్మీడియట్ పరీక్షల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది కూడా తగినంత ఓఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. శ్రావ్యశ్రీ, నర్సింగ్ అధికారి నగ్మా, ఔషధ నిర్వాహకురాలు లక్ష్మి, అకౌంటెంట్ నాగలక్ష్మి, ఏఎన్ఎం లు,నాగలక్ష్మి నాగలక్ష్మి, నాగరాణి,రాజేశ్వరి,భవాని,చంద్రమ్మ పాల్గొన్నారు.

## సోలార్ విలేజ్ గా రఘునాథపాలెంను అభివృద్ధి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారని, వారిలో 821 ఇళ్లలో సోలార్ రూఫ్ టాప్ లు ఏర్పాటు చేయడానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 110 ఇళ్లలో సోలార్ రూఫ్ టాప్ ల ఏర్పాటు పూర్తయిందని అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రఘునాథపాలెంను భవిష్యత్తులో "సోలార్ విలేజ్"గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతి ఇంటికి కనీసం 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్రామంలోని కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, ఇతర సామూహిక ప్రదేశాలపై కూడా సోలార్ రూఫ్ టాప్ లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలో అదనపు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సోలార్ రూఫ్ టాప్ ల ద్వారా ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్ ను గ్రిడ్ కు విక్రయించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.గ్రామంలో జరుగుతున్న సెన్సస్–2027 కార్యక్రమంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజలు సరైన సమాచారాన్ని అందించాలని, ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తప్పుడు సమాచారం ఇవ్వవద్దని సూచించారు. జనగణన కారణంగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు ప్రభావితం కావని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా

(మొదటి పేజీ తరువాయి...)



దయానంద్ పాల్గొన్నారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాగమయి భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హనుమంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి. భక్తిభావం సమాజంలో సానుకూల శక్తిని నింపుతుంది అని అన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మత్తుకు యువత చిత్తు

### గంజాయికి బానిసగా యువత

- బాధితుల్లో విద్యార్థులే అధికం
- బోనకల్ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన
- మండలంలో గంజాయి డాన్ అంటూ మారు మోగుతున్న ఓ యువకుడి పేరు.?
- ఎక్సైజ్ ,పోలీసు శాఖ అధికారులు స్పందించాలి
- ముక్తకంఠంతో కోరుతున్న మండల వాసులు



● బోనకల్, ప్రజాజ్యోతి

**గంజాయి మత్తు తో యువత జీవితంలో చీకటిని నింపుతున్నది. అంతేకాకుండా మత్తులో లైంగిక దాడులకు, చెడు అలవాట్లకు పాల్పడే స్థితికి చేరుకుంటున్నారు. సైతం గంజాయి మత్తు చేరి ఎందరో కుటుంబాల్లో చిచ్చు పెడుతున్నది. గంజాయికి బానిసై యువత మత్తుతో చిత్తవుతున్నారు.**



మండలంలో గంజాయి మత్తుకు అలవాటుపడిన కొంతమంది యువకులు అర్ధరాత్రి పూట రోడ్లపై తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు మండల వ్యాప్తంగా నడుస్తున్న చర్చ.? ముఖ్యంగా మండలంలో ఓ గ్రామంలో గంజాయి డాన్ అంటూ ఓ యువకుడి పేరు మారుమోగుతున్నట్లు తెలుస్తుంది.? ఆ గ్రామంలో ఆ యువకుడిని చూస్తే మహిళలు భయపడే పరిస్థితులు నెలకొంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.? ఆ గంజాయి డాన్ తో పాటు అదే గ్రామంలో మరి కొంతమంది యువకులు కలిసి భారీగా గంజాయి సేవిస్తున్నట్లు ఆ గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఆ గంజాయి డాన్ రోడ్డు మీదకి వస్తున్నాడు అంటే పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు భయపడుతున్నట్లు ఆ గ్రామంలో చర్చలు జోరుగా నడుస్తున్నాయి. ఈ విషయం బోనకల్ మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉదయం నుంచి సాయంత్రం చీకటిబడే వరకు మత్తులో జోగుతాడట.? ఆ గంజాయి డాన్ వల్ల ఆ గ్రామంలో కొంతమంది యువకులు కూడా గంజాయికి అలవాటు పడ్డట్టు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.? ఆ గంజాయి డాన్ గంజాయి సేవించడమే కాకుండా రవాణా కూడా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.? మత్తు పదార్థాలు వినియోగించిన వారే వ్యాపారులుగా మారుతున్నట్లు తెలుస్తుంది.? వీరి వ్యాపారం క్రమంగా గ్రామాలకు విస్తరించడం కలవరపెడుతోంది. పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు గంజాయి విక్రయదారులు, వినియోగదారులపై నిఘా పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలవాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఖరీఫ్ సీజన్ కు ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని ఆదేశించారు. రైతు సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు.ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం జిల్లా, డివిజన్,మండల స్థాయిల్లో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విత్తన గోదాములు,సీడ్ షాపులపై నిరంతరం తనిఖీలు నిర్వహించి విత్తనాల నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.రైతులు తప్పనిసరిగా లైసెన్స్ పొందిన విత్తన షాపుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.కొంతమంది వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతూ రైతులను మభ్యపెట్టి నకిలీ విత్తనాలను విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారని,అలాంటి మోసాలను అరికట్టేందుకు రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రైతు వేదిక సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏ ఇ వో లు) పాల్గొని గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాలు చేపట్టిన చర్యల అనంతరం క్రమం తప్పకుండా మీడియా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్తనాలపై సమాచారం అందించేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక ఫోన్ నంబర్ ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతులను అప్రమత్తం చేయడంలో అవగాహన కార్యక్రమాలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.ఏఈవోలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వంద శాతం క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతు రిజిస్ట్రీని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచిస్తూ, ప్రతి ఏఈవో రోజుకు 20 రైతు రిజిస్ట్రీలు, ప్రతి ఎంఏవో 30 రైతు రిజిస్ట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామాల్లో రైతు రిజిస్ట్రీ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సాగు ప్రారంభానికి ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి కావాలని స్పష్టం చేశారు.భవిష్యత్తులో రైతు రిజిస్ట్రీ ఆధారంగానే అవసరమైన విత్తనాలు, ఎరువుల సరఫరా నిర్వహించబడుతుందని తెలిపారు.ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించేందుకు ప్రత్యేక దృష్టిసారించాలని కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ,ఉద్యాన వన శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారీ డి.పుల్లయ్య, వ్యవసాయ,పోలీస్,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల ఆత్మీయ సభను విజయవంతం చేయండి

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి పదవి చేపట్టి 40 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా నేడు సాయంత్రం 05.00 గంటలకు ఖ మ్మం నగరం లోని ఎస్ ఆర్ అండ్ బీ జీ ఎన్ ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయ సభను విజయవంతం చేయాలని జిల్లా శ్రేణులనుకోరారు.అదే విధంగా వారు అభివృద్ధికి మారు పేరు అని కొనియాడారు.అనంతరం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితంలో ప్రజాసేవ,అభివృద్ధి ,రైతు సంక్షేమం కోసం కృషి చేశారని తుమ్మల ఆత్మీయ సభను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ శ్రేణులను కోరారు.అనంతరం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ దురంధరుడని,40 ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని అభివృద్దే ధ్యేయంగా పనిచేసిన అలుపెరుగని యోధుడని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.అనంతరం జిల్లా రైతు కన్వీనర్ నల్లమల వేంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా లు మాట్లాడుతూ రేపటి తుమ్మల నాగేశ్వరరావు ఆత్మీయ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఏ ఐ సి సి సేవాదళ్ కోఆర్డినేటర్ చోటా బాబా, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్,జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మూడు ముంతల గంగరాజు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, మాజీ కౌన్సిలర్ నగర కాంగ్రెస్ కమిటి సభ్యులు పాలకుర్తి నాగేశ్వరరావు,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర కాంగ్రెస్ కమిటి సభ్యులు కోసూరి ప్రసాద్,సంపటం నరసింహారావు,నాగటి చంద్రశేఖర్ , కోనేటి నారాయణ,నగర కాంగ్రెస్ నాయకులు ప్రతిభారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను ఫోన్ లో పరామర్శించిన వద్దిరాజు రవిచంద్ర



**కారేపల్లి,మే 12, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని రామలింగాపురం(కారేపల్లి క్రాస్ రోడ్)లో గల బీఆర్ఎస్ నాయకుడు,మాజీ వార్డు సభ్యుడు సిద్ధం శెట్టి చిన్న నాగయ్య తల్లి సిద్ధం శెట్టి వెంకట నరసమ్మ(54) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఫోన్ చేసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మంగళవారం కారేపల్లి క్రాస్ రోడ్ లో వెంకట నరసమ్మ అంతక్రియలు జరగగా బిఆర్ఎస్ జిల్లా నాయకుడు ముత్యాల వెంకట అప్పారావుతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులు హాజరై మృత దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.

## వెంకటాపురం గ్రామంలో భక్తంజనేయ జయంతి వేడుకలు



**వేంసూరు మే 12 ప్రజాజ్యోతి** వేంసూరు మండలంలోని వెంకటాపురం గ్రామంలో భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం,భజనలు నిర్వహించారు.అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,భక్తులు గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

- **వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తెల్లాకుల శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు**
- **ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్న నాయకులు**




**బోనకల్, మే 12 (ప్రజా జ్యోతి ):** వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ నిర్ణయం మేరకు ఈనెల ఖమ్మం కలెక్టరేట్ ముందు వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20వ తారీకు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని మంగళవారం బోనకల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు బోనకల్ మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు తెల్లాకుల శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు చేరుకొని వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ఈనెల 15వ తారీకు అన్ని గ్రామపంచాయతీ ఆఫీసుల ముందు జరిగే ధర్మాను , ఈ నెల 20వ తారీకు ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం బోనకల్ మండలం కమిటీ నెంబర్ ఉప్పర శ్రీను, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గోన్న కాంగ్రెస్ నాయకులు

**చింతకాని మే12 ప్రజాజ్యోతి :** నాగులవంచ గ్రామంలో ఏరదేశి గురవయ్య – కృష్ణవేణి దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించరు,ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,సర్పంచ్ నారగాని రాంబాయి ,ఉప సర్పంచ్ అంబటి శరత్,మాజీ సర్పంచ్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంభం వీరభద్రం,మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి బసవయ్య,ఆలస్యం శ్రీను,ఏరదేశి గోపాల్ రావు సెక్రటరీ చిరంజీవి పల్గున్నారు ఈ సందర్భంగా సొంతింటి కలను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఏరదేశి గురవయ్య దంపతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## మొక్కజొన్నల కొనుగోలు సమస్యలపై జాయింట్ కలెక్టరు ను కలిసినా ఎఎంసి చైర్మన్

**చింతకాని మే12 ప్రజాజ్యోతి :** మత్కేపల్లి ఎఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మరియు నాగులవంచ సొసైటీ చైర్మన్ నల్లమోతు శేషగిరిరావు గారు మొక్కజొన్న కొనుగోలు అనుమతుల విషయమై జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి రైతుల సమస్యలను వివరించారు. ప్రస్తుతం 500 మెట్రిక్ టన్నుల అనుమతి మాత్రమే ఉండగా,దానిని 2000 టన్నుల వరకు పెంచాలని కోరారు.దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం 500 మెట్రిక్ టన్నులు, అంటే సుమారు 10,000 బస్తాలకు మాత్రమే అనుమతి ఉన్నట్లు తెలిపారు. అనంతరం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 1000 మెట్రిక్ టన్నులకు, అంటే సుమారు 20,000 బస్తాలకు అనుమతి ఇవ్వడం జరిగినది. అలాగే ప్రతిరోజు ట్రాన్స్‌పోర్ట్ మరియు కొనుగోళ్లు నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగినది.అదేవిధంగా ట్రాక్టర్ల ద్వారా కొనుగోళ్లకు అనుమతి లేదని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. అయితే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చివరి రైతు వరకు మొక్కజొన్న కొనుగోలు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.రవాణా మరియు లోడింగ్ సమస్యల కారణంగా కొనుగోళ్లు కొంత నెమ్మదిగా జరుగుతున్నాయని, రైతులు సహకరించాలని అంబటి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరించి వేగవంతంగా కొనుగోళ్లు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


## ఘనంగా హనుమాన్ జయంతి





**చింతకాని మే12 ప్రజాజ్యోతి :** మండలంలోని నేరడ గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద స్వామి వారికి పట్టు వస్త్రాలు పూలతో అలంకరణ చేసి అభిషేక కార్యక్రమాలు గ్రామ అయ్యగారు శ్రీ ఇంగువ గిరిశర్మ జరిపారు భక్తులు స్వామివారి దర్శించుకున్నారు, భక్తులు అందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీ కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు చెవుల తిరుపతిరావు నున్నా శ్రీను వంకాయలపాటి రామయ్య గోగుల ఆది మట్టా రవి మేడా భాస్కర్ సుబ్బారావు పులిపాటి వీరబాబు షేక్ రసూల్ మట్టా వినయ్ ఏగనాటి శంకర్రావు కనకపూడి శంకరరావు తదితరులు ఉన్నారు.

## అగ్నికి అహుతైనా సుబాబుల్ తోట



**చింతకాని మే12 ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామం, బస్వాపురం రెవెన్యూ పరిధిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుని సుబాబుల్ తోట పూర్తిగా దగ్ధమైంది. గ్రామానికి చెందిన అడ్వకేట్ కన్నెబోయిన నాగేశ్వరావుకు చెందిన సర్వే నంబర్ 160 లో ఉన్న సుమారు ఒక ఎకరం విస్తీర్ణంలోని రెండేళ్ల వయస్సు గల సుబాబుల్ తోట అగ్నికి ఆహుతి అయింది. ఈ ఘటనలో సుమారు రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు తెలిపారు. చుట్టుపక్కల రైతులు చెత్తకు నిప్పంటించడంతో మంటలు వేగంగా వ్యాపించి తోటను చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. దూర ప్రాంతం నుంచి వచ్చిన మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో చెట్లు పూర్తిగా కాలిపోయాయి. అగ్ని ప్రమాదం తీవ్రత అధికంగా ఉండటంతో తోట చుట్టూ ఏర్పాటు చేసిన పెన్సింగ్ రాళ్లు కూడా వేడికి పటుత్వం కోల్పోయాయి. కొన్ని రాళ్లు ఇప్పటికే కూలిపోగా, మరికొన్ని ముట్టుకుంటే పడిపోయే పరిస్థితిలో ఉన్నాయని రైతు నాగేశ్వరావు తెలిపారు.రెండేళ్లుగా ఎంతో శ్రమించి పెంచుకున్న తోట ఒక్కసారిగా దగ్ధమవడంతో తీవ్రంగా నష్టపోయినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఘటనపై స్థానిక అధికారులు స్పందించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తరఫున తగిన పరిహారం అందించాలని బాధిత రైతు కన్నెబోయిన నాగేశ్వరావు కోరుతున్నారు.

## రైతును రాజుగా చేసిన ఘనత కేసిఆర్ దే

- కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులు కష్టాలు
- అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- ఇప్పటికైనా స్థానిక మంత్రులు స్పందించాలి
- ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



**బోనకల్, మే 12 (ప్రజా జ్యోతి ):**తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతుని రాజు గా చేసిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందనీ ఖమ్మం మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు మళ్ళీ కష్టాలు మొదలయ్యాయి అని ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం బోనకల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు తో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత నెల రోజులుగా రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక మంత్రులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల మాజీ జెడ్పీటిసి బానోత్ కొండ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు పారా ప్రసాద్, వేమూరీ ప్రసాద్, బందం నాగేశ్వరరావు, పెనుకొండ ఏడుకొండలు, గద్దల వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల రవీంద్ర బాబు, చావా హనుమంత రావు , చేపూరి స్వామిదాసు, కాకాని శ్రీనివాస రావు, రామకృష్ణ ,కేతినేని సత్యనారాయణ , గుండపునేని సుధాకర్ రావు, యనమద్ది శ్రీనివాస రావు , తేళ్ళూరి రమేష్, నరసింహ రావు , చిట్టోజ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితో ఎన్నో ప్రయోజనాలు

- వ్యవసాయ డాక్టర్ చైతన్య



**కారేపల్లి, మే 12, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామంలో మంగళవారం రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వి. చైతన్య మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి, సాగు ఖర్చును తగ్గించడంపై రైతులకు అవగాహన కల్పించారు. దీంతోపాటుగా అధిక రసాయనాలను వా డడం వలన కలిగే అనర్థాలను, పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అదేవిధంగా వానాకాలంలో వేయవలసిన పంటల గురించి, సా గునీటిని ఆదా చేయడం , సేంద్రియ విధానంలో పంటలను సాగు చేయడం వంటి పలు అంశాల గురించి రైతులకు కూలంకుషంగా వివరించారు. స్థానిక సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ రైతులు పంట వ్యర్థాలను కాల్చకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు షేక్ మున్ని, బాణోత్ మ హేష్, ఎం. చంద్రకళ, బి. నరేష్, అప్పాయిగూడెం రైతులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చారు - అమలు చేశారు

- పదో తరగతి లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఉచిత విమాన ప్రయాణం
- ఇచ్చిన హామీ అమలు చేసిన ఊటుకూరు ఫౌండేషన్
- విద్యార్థులలో ఆలోచనలు, పట్టుదలను కల్పించిన ఊటుకూరి నాగేశ్వరరావు
- ఉచిత విమాన ప్రయాణంలో విద్యార్థుల వెంట ఊటుకూరి ఫౌండేషన్ అధ్యక్షులు ఊటుకూరి నాగేశ్వరరావు , మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య
- ఉచిత విమాన ప్రయాణంతో సంతోషంలో విద్యార్థులు
- మేము విమానం ఎక్కు తామని ఊహించలేదు అంటున్న విద్యార్థులు

**బోనకల్, మే 12 (ప్రజా జ్యోతి ):** 10 వ తరగతిలో పరీక్ష ఫలితాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఉచిత విమాన ప్రయాణం చేపిస్తానని నాడు ఊటుకూరి ఫౌండేషన్ అధ్యక్షులు ఊటుకూరు నాగేశ్వరరావు మండల విద్యా శాఖ అధికారి గ్రామాల పుల్లయ్య సమక్షంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఊటుకూరి ఫౌండేషన్ వారు ఇద్దరు విద్యార్థులకు మంగళవారం ఉచిత విమాన ప్రయాణానికి తీసుకువెళ్లారు. నాడు ఇచ్చిన హామీ మేరకు మాట తప్పకుండా అమలు చేశారు. విద్యార్థులు ఉచిత విమాన ప్రయాణానికి పయనమయ్యారు. ఊటుకూరి నాగేశ్వరావు ఇచ్చిన హామీతో విద్యార్థులలో ఆలోచనలు పట్టుదలను కల్పించారు. మండల పరిధిలోని తూటికుంట్ల ప్రాథమిక పాఠశాలలో 12 మార్చి 2026న జరిగిన ఓ కార్యక్రమంలో తూటికుంట్ల గ్రామానికి




చెందిన ఊటుకూరు ఫౌండేషన్ అధ్యక్షుడు ఊటుకూరి నాగేశ్వరరావు 10వ తరగతిలో బాలికల , బాలుర విభాగంలో ప్రథమ స్థానాలను సాధించిన విద్యార్థులను ఉచితంగా విజయవాడ నుంచి హైదరాబాదు వరకు విమాన ప్రయాణం చేయిస్తానని నాడు హామీ ఇచ్చారు.దీనిలో భాగంగా 10 వ తరగతిలో ఆళ్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఆళ్లపాడు విద్యార్థి తాళ్లూరి భాను ప్రకాష్ బాలుర విభాగంలో మండల స్థాయిలో 600 మార్కులకు గాను 560 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. అదేవిధంగా బాలికల విభాగంలో రావినూతల ఉన్నత పాఠశాలకు చెందిన తాటికొండ చంద్రిక 600 మార్కులకు గాను 546 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. మండల స్థాయిలో ఈ ఇద్దరు విద్యార్థులకు ఉచిత విమాన ప్రయాణ సౌకర్యం వరించింది.తాళ్లూరి భాను ప్రకాష్, తాటికొండ చంద్రికలను తీసుకొని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఊటుకూరు నాగేశ్వరరావు విజయవాడలోనే గన్నవరం విమానాశ్రయానికి వెళ్లారు. అక్కడ విమానంలో ఎక్కి హైదరాబాదు వెళ్లారు. హైదరాబాదు నుంచి తిరిగి మంగళవారం రాత్రి స్వగ్రామాలకు చేరుతారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలకరించగా తమకు ఎంతో సంతోషంగా ఆనందంగా గర్వంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తాము విమానం ఎక్కుతామని జీవితంలో ఊహించలేదని కానీ అతి తక్కువ వయసులోనే విమానంలో ప్రయాణం చేయటం ఎంతో అనుభూతి కలిగిందన్నారు. తమకు పదవ తరగతిలోనే విమానం యొక్క అవకాశాన్ని కల్పించిన ఊటుకూరు ఫౌండేషన్ అధ్యక్షులు ఊటుకూరి నాగేశ్వరరావుకి మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు

## విజేతలుగా నిలిచిన బీసీ కాలనీ టీం కు 10000 రూపాయలు అందచేసిన సింగరేణి సర్పంచ్: మేదరి టోనీ



**కారేపల్లి, మే 12, ప్రజా జ్యోతి:**ఇటీవల సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి లో జరిగిన 2 మండలాల క్రికెట్ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన సింగరేణి గ్రామానికి చెందిన బీసీ కాలనీ టీంకు అభినందనలు తెలిపి ప్రోత్సాహంగా పది వేల రూపాయలను సింగరేణి సర్పంచ్ మేదరటోని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి గ్రామాన్ని మొదటి స్థానంలో విజేతలుగా నిలిపిన వారందరికీ అభినందనలు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని, గ్రామంలోని యువత అన్ని రంగాల్లో రాణించాలి ఈ గెలుపును గ్రామంలోని యువత ఆదర్శంగా తీసుకొవాలని అన్నారు.నేను, మా పాలకవర్గం యువతకు ఎల్లవేళలా ఎలాంటి సహకారం కావాలన్నా అందుబాటులో ఉంటామని తెలుపుతు స్థానిక వార్డు మెంబర్లు చేతుల మీదుగా పదివేల (10000) రూపాయలను అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్లు రావుల రాజశేఖర్, గిరిబోయిన రాధ, రాబోత్ రమేష్, దామర్ల నాగరాజు, కాకాటి సాయి, ఫిరోజ్, బీసీ కాలనీ క్రికెట్ టీం, బీసీ కాలనీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల 40 ఏళ్ల ప్రస్థానం - ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసి,మంత్రిగా 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న తుమ్మల నాగేశ్వరరావు నగరంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించ బ డింది. న గ ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టాన .సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ ఆధ్వర్యంలో 43, 44వ డివిజన్లలో భారీ పాదయాత్ర,పర్యటన సాగింది.పాల్గొన్నవారు.ఈ పర్యటనలో సుమారు సుమారు 50 మందికి పైగా ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.అభివృద్ధి శిలాఫలకాలే సాక్ష్యం:పర్యటనలో భాగంగా గుడిపూడి జగదీష్ మాట్లాడుతూ, ఖమ్మం నగరం నేడు ఈ స్థాయిలో ఉందంటే అది తుమ్మల దూరదృష్టి వల్లే సాధ్యమైందని కొనియాడారు. 43,44వ డివిజన్లలో పర్యటిస్తున్నప్పుడు మంత్రి గతంలో శంకుస్థాపన చేసిన,ప్రారంభించిన అనేక అభివృద్ధి పనుల శిలాఫలకాలు ఆయన చేసిన అద్భుత ప్రగతికి సజీవ సాక్ష్యాలని పేర్కొన్నారు.రోడ్లు, డ్రైనే జీ వ్యవస్థ, మంచినీటి సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనలో తుమ్మల మా ర్కు స్పష్టంగా కనిపిస్తుందని ఆయన వివరించారు.ప్రజల మద్దతు సీనియర్ నాయకులు గుడిపూడి జగదీష్ పిలుపును అందుకున్న 43, 44వ డివిజన్ల కాం గ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో భాగస్వాముల య్యారు.ఇంటింటికీ తిరుగుతూ తుమ్మల అందించిన సేవలను, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిని కాంక్షించే వ్యక్తి తుమ్మల అని, ఆయన 40 ఏళ్ల పాలన ఖ మ్మం జిల్లా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదని కార్యకర్తలు నినదించా రు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ పూనుకోలు నీరజ, గ్రంథాలయం చైర్మన్ ఖాదర్ బాబా, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మర్లపాడు హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం నిర్వహించిన భక్తులు

**వేంసూరు,మే12 ప్రజాజ్యోతి** ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో వ్యాపార కూడలిలో గల భక్తాంజనేయ స్వామి కోవెలలో మంగళవారం హనుమాన్ జయంతి పండుగను హైందవ భక్తులు ఘనంగా నిర్వహించారు.పలు రకాల పుష్పాలతో భక్తాంజనేయ స్వామి వారికి అలంకరణ చేశారు.విశిష్ట పూజలు నిర్వహించారు.మహిళా భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాన్నదాన(నారాయణ సేవ) కార్యక్రమంలో వందలాదిగా భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించి స్వామి వారికి కానుకలు సమర్పించారు.



